17 T

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22

## సామాన్య శాస్త్రం - పేపర్ - 1

### (భౌతిక రసాయన శాస్త్రం)

### (తెలుగు మీడియం)

### పార్టు - ఎ & బి

తరగతి : 8 ] (గరిష్ఠమార్కులు : 40) [ సమయం : 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో పార్ట్ - ఎ మరియు పార్ట్ - బి లు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రము (పార్ట్ - ఎ & బి) చదువుకోవడానికి 15 ని॥ జవాబులు రాయడానికి గం. 2.30 ని॥ సమయం ఉంటుంది.
3. పార్ట్ - ఎ లోని ప్రశ్నలకు సమాధానాలను సమాధానపత్రంలోనే రాయాలి.
4. పార్ట్ - ఎలో మూడు సెక్షన్లు ఉంటాయి.
5. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
6. సమాధానం స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.
7. సెక్షన్ - III లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.
8. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎతో పాటు పార్ట్ - బి పేపర్ కూడా ఇవ్వబడుతుంది.

మార్కులు : 30 ] **పార్టు - ఎ** [ సమయం : 2 గం॥

## విభాగం - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించబడినది.

3. ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానాలు వ్రాయవలెను. **4 x 1 = 4**

1. చెట్టు మీద నుండి ఒక పండు జారిపడుతున్నది. ఆ పండు మీద పనిచేసే బలమేది ?
2. "ఇగురుట"ను నిర్వచించండి.
3. ఆటగాళ్లు వేసుకొనే బూట్లకు అడుగుభాగంలో చిన్న, చిన్న బొడిపలు ఎందుకుంటాయి ?
4. కృత్రిమ దారాల వనరులు ఏమిటి ?

## విభాగం - II

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు కేటాయించబడినది. **5 x 2 = 10**

5. సూర్యునిలో జరిగే ప్రేలుళ్ల ధ్వనులను మనం ఎందుకు వినలేమో వివరించండి ?

[ Turn Over

6. పట్టికను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

| సమయం → <br> పట్టణం ↓ | ఉ.6 వద్ద | సా.6 వద్ద |
|---|---|---|
| A | $-3^{o}C$ | 300K |
| B | 271K | $27^{o}C$ |

ఎ) ఉదయం 6గం॥ల వద్ద, ఏ పట్టణంలో ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నది ?

బి) ఏ సమయం వద్ద, రెండు పట్టణాలలో ఒకే ఉష్ణోగ్రత ఉన్నది ?

7. నిభా, తన తల్లిదండ్రులకు శీతాకాలంలో వేసుకొనే దుస్తులు కొనాలని అనుకుంది. నీవు ఏ రకమైన బట్టలను కొనమని సలహాయిస్తావు ? కారణాలు చెప్పండి.

8. భూమి మీద ఘర్షణ లేదని ఊహించండి. ఏం జరుగుతుందో వివరించండి.

9. వస్తువుల మధ్య స్థైతిక ఘర్షణ ఉండాలంటే కావలసిన షరతులు ఏమిటి ?

## విభాగం – III

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు కేటాయించబడినది. **4 x 4 = 16**

10. a) స్పర్శాబలం, క్షేత్రబలం మధ్య భేదాలను వివరించండి.

**(లేదా)**

b) మీకు తెలిసిన మూడు సంగీత పరికరాల పేర్లు రాయండి. అవి ఏ విధంగా ధ్వనిని ఉత్పత్తి చేస్తాయో వివరించండి.

11. a) "ఒక వస్తువులోని కంపనాలు ధ్వనిని ఉత్పత్తి చేస్తాయి". అని మీరు ఎలా రుజువు చేస్తారు ?

**(లేదా)**

b) రెండు వాయువుల మధ్య వ్యాపన వేగం కనుగొనుటకు ఒక ప్రయోగాన్ని వివరించండి.

[ Contd... 3rd

12. a) క్రింది పట్టికను పరిశీలించి, అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| వస్తువు | రీసైకిల్ అవుతాయా ? | థర్మోప్లాస్టిక్ / థర్మోసెట్టింగ్ ప్లాస్టింగ్ |
|---|---|---|
| P.E.T బాటిల్ | ✓ | థర్మోప్లాస్టిక్ |
| ఎలక్ట్రిక్ స్విచ్ | ✗ | థర్మోసెట్టింగ్ ప్లాస్టింగ్ |
| కంప్యూటర్ కీబోర్డు | ✗ | థర్మోసెట్టింగ్ ప్లాస్టింగ్ |
| పాలిథీన్ సంచి | ✗ | థర్మోప్లాస్టిక్ |

ఎ) రీసైకిల్ చేయలేని వస్తువుల పేర్లు వ్రాయండి.

బి) రీసైకిల్ చేయలేని, థర్మోసెట్టింగ్ ప్లాస్టిక్ వస్తువులేవి ?

సి) రీసైకిల్ చేయలేని, థర్మోప్లాస్టిక్ వస్తువులేవి ?

డి) రీసైకిల్ చేయగల, థర్మోప్లాస్టిక్ వస్తువులేవి ?

**(లేదా)**

b) క్రింది పట్టికను పూరించుము.

| ధర్మం | ఘనపదార్థం | ద్రవపదార్థం | వాయుపదార్థం |
|---|---|---|---|
| ఆకారం | స్థిరం | | |
| ఘనపరిమాణం | | | స్థిరంకాదు |
| సంపీడ్యత | | | గరిష్టం |
| వ్యాపనం | | మధ్యస్థం | |

13. a) సార్వత్రిక రీసైక్లింగ్ పటము అనగానేమో తెలిపి, పటం గీయండి.

**(లేదా)**

b) వాలుతలంపై జారుతున్న వస్తువుపై పనిచేసే బలాలను తెలిపే స్వేచ్ఛా వస్తుపటం గీయండి.

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22

## సామాన్య శాస్త్రం - పేపర్ - 1

(భౌతిక రసాయన శాస్త్రం)

(తెలుగు మీడియం)

పార్టు - బి

తరగతి : 8 ] (మార్కులు:10) [ సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణం | $AS_1$ | $AS_2$ | $AS_3$ | $AS_4$ | $AS_5$ | $AS_6$ | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్యలు | 2,3,4,9,10,14,16,17, 18,19,20,21,22,26, 27,28,29,30,32 | 1,8,15, 24 | 11,23,25, 31,33 | 6,12 | 13 | 5, 7 | 33 | |
| కేటాయించిన మార్కులు | 16 | 4 | 6 | 6 | 4 | 4 | 40 | |
| మొత్తం | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................................. క్రమ సంఖ్య : ..............

గమనిక :- 1) ప్రతి ప్రశ్నకు నాలుగు బహుళైచ్ఛిక సమాధానాలు A, B, C, D లను సరైన దానిని బ్రాకెట్లలో ఉంచండి.

2) కొట్టివేత సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

3) అన్ని ప్రశ్నలకు సమానమైన మార్కులు.

### విభాగం - IV    20 x ½ = 10

గమనిక :- 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

2) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

14. క్రింది వాటిలో క్షేత్రబలం కానిది [ ]

A) గురుత్వాకర్షణ బలం    B) స్థావర విద్యుత్ బలం

C) తన్యత    D) అయస్కాంత బలం

15. కత్తి పదును లేనివైపు కాకుండా పదునైన వైపుతో మనం కూరగాయలను సులభంగా కోయగలము. ఎందుకంటే [ ]

A) పదును లేని అంచు తక్కువ స్పర్శాతలాన్ని కలిగి ఉంటుంది

B) పదునైన అంచు తక్కువ స్పర్శాతలాన్ని కలిగి ఉంటుంది

C) పదునైన,అంచు తక్కువ పీడనాన్ని చూపుతుంది

D) పదును లేని అంచు ఎక్కువ పీడనాన్ని చూపుతుంది

[ Turn Over

16. పీడనం ఆధారపడేది [ ]

A) ద్రవ్యరాశి, బలం B) బలం, వైశాల్యం

C) బలం, ఘనపరిమాణం D) ద్రవ్యరాశి, ఘనపరిమాణం

17. ధ్వని తీవ్రత ______ మించితే, దానికి ప్రమాదం [ ]

A) 80 dB B) 60 dB C) 50 dB D) 55 dB

18. క్రింది వానిలో ధ్వనికి సంబంధించి సరికానిది [ ]

A) ధ్వని శక్తిని కలిగి ఉంది

B) ధ్వని ప్రసరణకు యానకం అవసరం

C) కంపనాలు ధ్వనిని ఉత్పత్తి చేస్తాయి

D) ధ్వని శూన్యం గుండా ప్రయాణిస్తుంది

19. నైలాన్ : కృత్రిమ దారం :: ______ : సెల్యులోజ్ దారం [ ]

A) రేయాన్ B) అక్రిలిక్ C) పాలిస్టర్ D) పట్టు

20. P : థర్మోప్లాస్టిక్‌ను వేడిచేసినప్పుడు మృదువుగా మారును

Q : థర్మోసెట్టింగ్ ప్లాస్టిక్‌లు స్థిరమైన నిర్మాణాన్ని కలిగి ఉంటాయి [ ]

A) P, Q లు సరియైనవి

B) P, Q లు సరియైనవి కావు

C) P సరియైనది, Q సరియైనది కాదు

D) P సరియైనది కాదు, Q సరియైనది

21. యంత్రాలలో భ్రమణంలో గల ఇనుప భాగాల మధ్య ఘర్షణను తగ్గించడానికి ______ ను వాడతారు [ ]

A) పౌడర్ B) బాల్ బేరింగ్స్ C) ఇసుక D) కార్బన్ పొడి

22. ______ ఘర్షణ స్వయం సర్దుబాటు బలం [ ]

A) జారుడు B) స్థైతిక C) దొర్లుడు D) డ్రాగ్

23. జతపరచుము [ ]

1) కందెనలు [ ] P) ఘర్షణను పెంచును

2) స్పర్శా వైశాల్యం [ ] Q) ఘర్షణను తగ్గించును


R) ఘర్షణ ఆధారపడదు

A) 1 - Q, 2 - P B) 1 - Q, 2 - R C) 1 - P, 2 - R D) 1 - P, 2 - Q

24. జిమ్నాస్టిక్స్‌లో వస్తువులు జారిపోకుండా, ఘర్షణను పెంచడానికి వేటిని వాడతారు [ ]

A) నూనె B) సబ్బు C) నీరు D) పౌడర్

25. పటంలో పనిచేసే ఫలిత బలం [ ]




A) 18N B) 20N C) 0N D) 16N

26. ఒక వస్తువు యొక్క తలం వేరొక తలం మీద లంబం దిశలో కలుగజేసే బలాన్ని ఏమంటారు ? [ ]

A) కండర బలం B) అయస్కాంత బలం

C) తన్యత D) అభిలంబ బలం

27. పీడనానికి S.I. పద్ధతిలో ప్రమాణం [ ]

A) న్యూటన్ B) జౌల్ C) పాస్కల్ D) హెర్ట్జ్

28. ________ అనేది పదార్థం మొత్తంగా జరిగే దృగ్విషయం [ ]

A) మరగడం B) ఇగురుట C) సాంద్రీకరణం D) ఇవన్నీ

29. LPG అనగా [ ]

A) లీటరు పెట్రోలియం వాయువు B) గరిష్ఠ పెట్రోలియం వాయువు

C) ద్రవీకృత పెట్రోలియం వాయువు D) ద్రవ పెట్రోలియం వాయువు

30. ఏ ఉష్ణోగ్రత వద్ద ఘనపదార్థం, ద్రవముగా మారునో, దీనిని ఏమంటారు ? [ ]

A) మరుగు స్థానం B) కరుగు స్థానం

C) ఘనీభవన స్థానం D) ఉత్పతనం

31. $0^oC$ కు సమానమైనది [ ]

A) 273K B) 0K C) 300K D) 27K

32. రెండు చేతులను ఒకదానితో ఒకటి రుద్దడం వలన వేడిగా ఉండటానికి కారణమైన ఘర్షణ [ ]

A) స్థైతిక ఘర్షణ B) జారుడు ఘర్షణ C) దొర్లుడు ఘర్షణ D) డ్రాగ్

33. ప్రవాహి ఘర్షణను గుర్తించండి [ ]

i) గాలిలో ఎగిరే పక్షి ii) నీటిలో ఈదే చేప

A) (i) మాత్రమే B) (ii) మాత్రమే C) (i) మరియు (ii) D) ఏదీకాదు